# జీవన రేఖలు .... సేవా మయూఖలు



## డా. ప్రసాద్ తోటకూర గారి సంక్షిప్త పరిచయం...

"మనసు పచ్చటి తోటలో...
విరబూసిన రంగుల పూలు...
విశాల హృదయ ప్రాసాదంలో...
పరిమళించిన సేవా సుమాలు...
అనుభవాల సారాంశాలు...
అవసరార్థులకు సేవాంశాలు...
దేశభక్తి, దైవభక్తి, సామాజికానురక్తి
స్పందనాశీలం, సానుకూల భావజాలం
ప్రసాద్ తోటకూర గారు ఒక పరిపూర్ణ వ్యక్తి
భరతమాత అమెరికా కందించిన తెలుగు శక్తి"

**"తోటివారికి సాయం చేయటం సామాజిక సేవగా కాదు, సామాజిక బాధ్యతగా భావిస్తాను"**... అనే డా. ప్రసాద్ తోటకూర గారి మహోన్నత మనస్తత్వం, విశిష్ట వ్యక్తిత్వం ఎంతో కొనియాడదగినవి.

అమెరికా.. చాలా మందికి ఆశల గమ్యం, ఆశయ స్వర్గం. నేటికీ ఎన్నో సమస్యలు,ఇబ్బందులు ఉన్నా, వాటిని గురించి ఆలోచిస్తూ కాలం వృధా చేయడం కన్నా పరిష్కారాన్వేషణ కు ప్రాధాన్యత ఇచ్చే తత్వం ప్రసాద్ గారిది.

తన సామాజిక సేవలో రజతోత్సవం గడిపినా విసుగు, విరామం లేకుండా వివిధ వ్యక్తులతో, సంస్థలతో పటిష్టమైన బంధాన్ని, అనుబంధాన్ని పెనవేసుకుని సాగుతున్న సేవాస్ఫూర్తి డా. ప్రసాద్ తోటకూర.

అమెరికా లోని టెక్సాస్ రాష్ట్రం లో ఉన్న డాలస్ లోని 'ఏక్ నజర్ డాట్ కామ్' అనే సంస్థకు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గా తన విద్యుక్త ధర్మాన్ని నిర్వహిస్తూనే, ఇతరులకు ఏ అవసరం ఉన్నా అప్పటికప్పుడు ఆపన్నహస్తం అందించే 'అభయప్రధాత' గా పేరు తెచ్చుకున్నారు. మొబిల్ఆయిల్ కార్పొరేషన్ లో మార్కెటింగ్ మేనేజర్ గా పని చేసిన వీరికి కార్పొరేట్ రంగంలోనూ వైవిధ్యమైన అనుభవం ఉంది.

గన్నవరం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ లో జన్మించిన తాను, ఇప్పుడు ఇంత ఉన్నత స్థితిలో స్థిరపడడానికి, సామాజిక సేవా స్ఫూర్తికి కారణం తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు శ్రీమతి శాంతా దేవి, శ్రీ తోటకూర అప్పరాయ వర్మ (రిటైర్డ్ హిందీ పండిట్) మరియు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయుల గొప్పతనమే

అంటారు డా. ప్రసాద్ తోటకూర. ఈ సేవా రూపానికి నిత్యవెలుగులందిస్తున్న జీవన దీపం శ్రీమతి స్వరూప రాణి గారు. స్వరూపా ప్రసాద్ ల పుణ్యపు కడుపున పుట్టిన పిల్లలు ప్రశాంతి, సుధీర్ లు అమ్మానాన్నల ఆత్మీయతకు, వారసత్వ సంస్కారానికి ప్రతిరూపాలు. తెలుగు భాష, సంస్కృతి పట్ల మక్కువ చూపే వీరివురూ వైద్య రంగంలో ఎంతో ఉన్నత స్థాయిలో స్థిరపడటం ముదావహం.

సంక్లిష్టమైన ఇమ్మిగ్రేషన్ సమస్యల పరిష్కారం, కుటుంబ పరంగా తెలుగు వాళ్లెదుర్కుంటున్న ఇబ్బందులు, ఆపత్సమయాల్లో అంకిత భావంతో, నిజాయితీగా సాయం చేసే ప్రసాద్ గారి ఆలంబన అమెరికా లోని మన వారికి కొండంత అండ. సమస్యల చీకట్లను పటాపంచలు చేసే ఈ ప్రయత్నం ఒక్క తెలుగు వారికే కాదు.. అమెరికా లో ఉంటున్న భారతీయులందరి పట్ల విస్తరించింది.

ప్రపంచ మానవాళికే శాంతి, అహింసల బాటను చూపిన మన జాతిపిత మహాత్మాగాంధీ స్మారక చిహ్నాన్ని (మహాత్మాగాంధీ మెమోరియల్ ప్లాజా) అమెరికా దేశంలోకెల్లా పెద్దదిగాను, విశిష్టంగాను డాలస్ లో నిర్మించడం కోసం ప్రసాద్ గారి అనేక సంవత్సరాల అవిరళ కృషి, సహనం, సామర్ధ్యం, ఆత్మస్థైర్యం, నలుగురిని కలుపుకుపోయే ఆయన నాయకత్వం అందరికీ ఆదర్శప్రాయం.

ప్రసాద్ గారి యొక్క మొక్కవోని నిస్వార్ధ కార్య దీక్షను చూసి అమెరికా లోని తెలుగువారు, భారతీయులే గాక, అమెరికన్లు సైతం ఆయన్ను 'సహృదయ సామాజిక సేవా నాయకుడు' గా గుర్తిస్తున్నారు. మినీ ప్రపంచం లాంటి అమెరికాలో ప్రజలందరు ఆయన్ను కనీ వినీ రీతిలో అభిమానిస్తున్నారు. స్పష్టంగా, సూటిగా, నిజాయితీగా మాట్లాడడం, స్వతంత్రంగా ఆలోచించడం, స్నేహ హస్తాన్ని అందించే స్వభావం కలిగిన డా. ప్రసాద్ తోటకూర గారు అమెరికాలో తిరుగులేని నాయకుడుగా అందరి అభిమానాన్ని చూరగొంటున్నారు.

సగటు భారతీయ విద్యార్థుల ఉన్నత విద్యావకాశాల స్వర్గం అమెరికా. తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ప్రోత్సాహం, యువత లో ఎదగాలన్న కాంక్ష భారతీయుల ముఖ్యంగా తెలుగు విద్యార్థుల సంఖ్య అమెరికాలో భారీగా పెరగడానికి కారణమవుతున్నది.

ఎఫ్-1 విద్యార్థి వీసాకు సంబంధించిన మార్గదర్శకాల్ని ఒక దార్శనిక దృక్పథంతో అలోచించి “అమెరికా లో ఉన్నత విద్యాభ్యాసం – F- 1 స్టూడెంట్ వీసా కొరకు మార్గదర్శకాలు” అనే డాక్యుమెంట్ ను రూపొందించడం ద్వారా విద్యార్థుల్లో అవగాహన పెంచారు.

“పుట్టిన ప్రతి ప్రాణి గిట్టక మానదని” తెలిసినప్పటికీ, మరణం గురించి ఆలోచించడడానికి ఎవరు ఇష్టపడరు అనే సత్యాన్ని గమనించి, అమెరికా లో అకస్మాత్తుగా లేదా సహజంగా మరణాలు సంభవించినప్పుడు ఆ పార్థివ దేహాలను భారతదేశంకు తరలించే ప్రక్రియల్లో ఉన్న వివిధ విధివిధానాలను లేదా అమెరికా లోనే అంతిమ

సంస్కారం చేయడానికి అవసరమైన ఏర్పాట్లను డా. ప్రసాద్ తోటకూర సోదాహరణంగా వివరిస్తూ "ది ఫైనల్ జర్నీ" అనే ఒక డాక్యుమెంట్ ను తయారు చేసి ఎంతో ఉపయోగపడ్డారు.

అమెరికా లో తరచూ జరుగుతున్నజాత్యహంకార దాడులతో ప్రవాస భారతీయులు భయాందోళనలలో ఉన్నప్పుడు... అమెరికా జీవితంలో ఉన్న అవకాశాలను, సవాళ్లను వివరంగా విశదీకరిస్తూ ప్రవాస భారతీయులు "భయంతో కాదు భద్రతతో మెలగాలి" అనే ఒక ప్రత్యేక డాక్యుమెంట్‌కు రూపకల్పన చేయడం ద్వారా తన విశిష్ట సామజిక సేవకు నిర్వచనంగా నిలిచారు.

జన్మనిచ్చిన, విలువైన విద్యను నేర్పిన, ఘనమైన సంస్కృతిని అందించిన అటు **భారతదేశానికి –** జీవనోపాధికి, విజ్ఞాన విస్తరణకు, అంతర్జాతీయ అవగాహనకు దోహదం చేస్తున్న ఇటు **అమెరికాకు –** అర్థవంతమయిన వారధి నిర్మించాలంటే మనమంతా అమెరికా జన జీవన స్రవంతి లో మమేకమై సాగాలన్నదే తమ ఆశయంగా చెబుతుంటారు డా. ప్రసాద్. ఎప్పటికప్పుడు అమెరికా లో వస్తున్న సామాజిక, రాజకీయ పరిణామాల్ని క్షుణ్ణంగా పరిశీలించాలి. అవసరమైన మేరకు తగిన రీతిలో స్పందించాలి. మనదైన వ్యక్తిత్వాన్ని కాపాడుకుంటూనే ఎదుటివారి విశ్వాసాన్ని చూరగొనాలి అని అంటారు ప్రసాద్ గారు.

## పురస్కారాలు మరియు సత్కారాలు :

- "పౌర సన్మానం", పుదుచ్చేరి ముఖ్యమంత్రి గౌరవనీయులైన శ్రీ నారాయణ స్వామి గారి చేతుల మీదుగా, 15వ వార్షిక యానాం ప్రజా ఉత్సవం, యానాం, పుదుచ్చేరి (2017)
- "ప్రత్యేక ప్రశంస మరియు సన్మానం", ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవనీయులైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నుండి, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి, ఆంధ్రప్రదేశ్ వారికి పది లక్షల రూపాయల విలువైన నిలువెత్తు మహాత్మా గాంధీ కంచు విగ్రహాన్ని బహుకరించినందుకు గాను (2017)
- "మహాత్మా గాంధీ సేవా మెడల్", గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థ, వాషింగ్టన్ డి.సి. (2014)
- "మెల్విన్ జోన్స్ ఫెలో అవార్డు", లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్, డాలస్, టెక్సాస్ (2014)
- "గౌరవ డాక్టరేట్ డిగ్రీ", గీతం విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ (2013)
- "అక్కినేని లైఫ్ టైమ్ స్వర్ణ కంకణం అవార్డు", డాక్టర్. అక్కినేని నాగేశ్వరరావు గారి చేతుల మీదుగా, వంశీ ఇంటర్నేషనల్, హైదరాబాద్ (2013)
- "ఉత్తమ కమ్యూనిటీ సర్వీస్ అవార్డు", గౌరవనీయులైన సౌత్ కెరొలిన స్టేట్ గవర్నర్ నిక్కి హేలీ నుండి, డాలస్, టెక్సాస్ (2011)
- "ఉత్తమ కమ్యూనిటీ సర్వీస్ అవార్డు", ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్, యూ.ఎస్.ఏ (2008)
- "అంతర్జాతీయ కమ్యూనిటీ సర్వీస్ అవార్డు", ఐ.టి.ఎల్.సి.ఎ, హైదరాబాద్ (2007)

- "సేవానిధి అవార్డు", డాక్టర్ సి. నారాయణ రెడ్డి గారి చేతుల మీదుగా, వంశీ ఇంటర్నేషనల్, హైదరాబాద్ (2006)
- "ఉగాది పురస్కారం", ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (టాన్‌టెక్స్), డాలస్, టెక్సాస్ (2004)
- "ఉత్తమ ఎన్నారై అవార్డు", ఢిల్లీ తెలుగు అకాడమీ, న్యూఢిల్లీ (2002)
- "అత్యుత్తమ కమ్యూనిటీ సర్వీస్ అవార్డు", గౌరవనీయులైన టెక్సాస్ రాష్ట్ర గవర్నర్ రిక్ పెర్రీ నుండి, గ్రేటర్ డాలస్ ఏషియన్ అమెరికన్ చాంబర్ ఆఫ్ కామర్స్ (జి.డి.ఏ.ఏ.సి.సి) (2001)
- "ప్రత్యేక ప్రశంస అవార్డు", కేర్ ఇంటర్నేషనల్, యూ.ఎస్.ఏ (2001)
- " ఉత్తమ కమ్యూనిటీ సర్వీస్ అవార్డు", ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) (2001)

## డా. ప్రసాద్ తోటకూర గారి నాయకత్వంలో సాధించిన విజయాలు – సేవలు :

### చైర్మన్, మహాత్మాగాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్ (2013 నుండి) :

- ప్రస్తుతం ప్రసాద్ గారి నాయకత్వంలో కొనసాగుతున్న సంస్థ ఇది. అమెరికా లోనే అత్యంత విశిష్టమూ, విశాలమూ, ప్రత్యేకమూ అయిన గాంధీ స్మారక నిర్మాణమిది.

### అధ్యక్షులు, ఇండియన్ అమెరికన్ ఫ్రెండ్ షిప్ కౌన్సిల్ (2016 నుండి) :

- అమెరికా రాజకీయవేత్తలు, రాజనీతిజ్ఞులు, విధాన నిర్ణేతలతో సన్నిహిత సంబంధాలు నెరపుతూ గత 25 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రతిష్టాత్మక జాతీయ సంస్థ కు అనేక పదవీ భాద్యతలు నిర్వహించి, ప్రస్తుతం అధ్యక్షుని గా భారత -అమెరికా సంబంధాల బలోపేతం కోసం కృషి చేస్తున్నారు.

### వ్యవస్థాపక అధ్యక్షులు మరియు అధ్యక్షులు, అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా (2014&2015) :

- నటసమ్రాట్ అక్కినేని ఒక తెలుగు పల్లెనుండి, సామాన్య రైతు కుటుంబం నుండి అంతర్జాతీయ స్థాయిలో ఒక మహోన్నత వ్యక్తిగా, మహా నటుడుగా ఎదిగారు. ఆయన కృషి, క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మస్థైర్యపు స్ఫూర్తిని భావితరాల కందించే సత్సంకల్పంతో 2013 లో ఈ సంస్థను స్థాపించి అక్కినేని పట్ల అభిమానాన్ని ఆచరణాత్మకంగా మార్చారు.

### అధ్యక్షులు, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) (2011-2013) :

- గుర్తింపు లేని అమెరికా విశ్వవిద్యాలయాల్లో చేరిన భారతీయ బాధిత విద్యార్థులకు అండగా నిలిచారు.

- ఎవరైనా దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పేతే, వారి కుటుంబాలకు సాయంగా నిలబడి – కష్టకాలంలో మనోస్థైర్యాన్ని అందించారు.
- తెలుగు భాష, సాహిత్య, సంగీత, కళా రంగాల పరిరక్షణకు, పరివ్యాప్తికి ఎనలేని సేవ చేశారు.
- విశ్వవిద్యాలయ స్థాయిలో యూనివర్సిటీ అఫ్ టెక్సాస్, ఆస్టిన్ లో తెలుగు భాషను భోధనాంశంగా ప్రవేశపెట్టి యువత చక్కని తెలుగు నేర్చుకొనే దిశగా కృషి చేశారు.
- 'తానా' అధ్యక్షులుగా పదివేలకు పైగా హాజరయిన రసజ్ఞులకు ఓ మరువలేని మధురానుభూతిగా 'తానా' మహాసభలను 2013 లో డాలస్ లో ఘనంగా నిర్వహించారు.
- తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయం మరియు యువతరానికి ప్రాధాన్యతనిస్తూ అత్యంత వైభవంగా నిర్వహించిన ఈ 19వ 'తానా' మహాసభల అనంతరం దాదాపు 5 లక్షల డాలర్లు (మూడు కోట్ల రూపాయలకు పైగా) ను మిగులు ఆదాయంగా సంస్థకు అందిచడం డా. ప్రసాద్ గారి నాయకత్వ పటిమకు ఒక మచ్చు తునక.

## అధ్యక్షులు, ఇండియా అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ (ఐ.ఎ.ఎన్.టి) (2002) :

- నాలుగు దశాబ్దాల చరిత్ర గలిగిన భారతీయ సంఘాల సంఘటిత వేదిక అయిన ఐ.ఎ.ఎన్.టి సంస్థకు మొట్టమొదటి తెలుగు సంతతికి చెందిన డా. ప్రసాద్ తోటకూర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం తెలుగు వారందరికీ గర్వకారణం.
- ప్రకృతి వైపరీత్యాలు, ఆపత్సమయాలలో స్పందనాత్మక హృదయంతో, పటిష్ట నాయకత్వంతో ప్రసాద్ గారు నేతృత్వం వహించారు. గుజరాత్ భూకంపం, ఒరిస్సా తుఫాను, 2009 సెప్టెంబరు 11 ఉగ్రదాడి లాంటి పలు సందర్భాలలో మిలియన్ డాలర్లకు పైగా విరాళాలు సేకరించి తక్షణ సాయంగా బాధితులకు అందజేశారు.
- సంపన్నులతోను, సామాన్యులతోను ప్రసాద్ గారికి ఉన్న స్నేహ సంబంధానికి, ఆత్మీయ బంధానికి ఇదొక ఉదాహరణ.

## చైర్మన్, సేవా కమిటి, డి. ఎఫ్. డబ్ల్యు. హిందూ టెంపుల్, ఇర్వింగ్, టెక్సాస్ (2000 & 2001) :

- “మానవ సేవే మాధవ సేవ” అనే స్ఫూర్తి తో భక్తిని, భారతీయ సాంస్కృతిక అనురక్తిని మరచిపోతున్న యువతీ యువకులను ప్రోత్సహించి ఆలయ సేవా కార్యక్రమాల్లో భాగస్వాముల్ని చేశారు.
- నిరాశ్రయులకు నీడ కల్పించడంలో, పేద విద్యార్థులకు ప్రాథమిక అవసరాలు తీర్చడంలో ముందుంటూ దేవాలయాన్ని సేవాలయంగా మలచారు.

## అధ్యక్షులు, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ (టాన్‌టెక్స్) (2000) :

- తమ సృజనాత్మక మేధ కు మరింత పదును పెట్టి సంస్థ తరపున నిత్య నూతనంగా సాగే రేడియో కార్యక్రమాలకు రూపకల్పన చేసి అసంఖ్యాక శ్రోతలను ఆకట్టుకున్నారు.

- "నెల నెలా తెలుగు వెన్నెల" అనే సాహిత్య వేదికకు అంకురార్పణ చేసి దానికి శాశ్వతత్వం కల్పించారు.

### ఎన్నో ప్రతిష్ఠాత్మక సంస్థలకు గౌరవ సలహాదారుగా సేవలందించారు :

- డాలస్ కౌంటీ కమ్యూనిటీ కాలేజీ డిస్ట్రిక్ట్ (డి.సి.సి.డి )
- డాలస్ కన్వెన్షన్ అండ్ విజిటర్స్ బ్యూరో (డి.సి.వి.బి )
- అమెరికన్ క్యాన్సర్ సొసైటీ (ఎ.సి.ఎస్ )
- కే. ఈ. ఆర్. ఎ, నేషనల్ పబ్లిక్ రేడియో
- టెక్సాస్ ఇంటర్నేషనల్ థియేట్రికల్ ఆర్ట్ సొసైటీ (టిఐటిఎఎస్ )
- డాలస్ పోలీస్ ఛీఫ్స్ రేషియల్ ప్రొఫైలింగ్ బోర్డ్ (డి.పి.సి.ఆర్.పి)
- వరల్డ్ అఫేర్స్  కౌన్సిల్ ఆఫ్ డాలస్ ఫోర్ట్ వర్త్ (డబ్ల్యు.ఎ.సి – డి.ఎఫ్.డబ్ల్యు)

### ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవసరాలకు నిధులు సేకరించి అండగా ఉన్నారు :

- ఒక లక్ష డాలర్ల తో కృష్ణాజిల్లా విద్యాభివృద్ధినిధి.
- ఒక లక్ష డాలర్ల తో 2010 ఆంధ్రప్రదేశ్ తుఫాను బాధితులకు సహాయనిధి.
- 5 లక్షల డాలర్ల తో గుజరాత్ భూకంప బాధితుల సహాయనిధి.
- ఒక లక్ష16 వేల డాలర్ల తో న్యూయార్క్ డిసాస్టర్ రిలీఫ్ నిధి.
- 75 వేల డాలర్ల తో ఒరిస్సా తుఫాను బాధితుల సహాయనిధి.

### ప్రతిష్ఠాత్మక సాహితీ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహకులుగా చారిత్రక సారధ్యం :

- పద్మభూషణ్ డా. వెంపటి చినసత్యం బృందం వారిచే అనేక కూచిపూడి నృత్య నాటికలు.
- పద్మవిభూషణ్ డా. మంగళంపల్లి బాలమురళీకృష్ణ గారిచే  పలు కచేరీలు.
- పద్మశ్రీ డా. శోభారాజు గారిచే భక్తి రస గాన సభలు.
- పద్మభూషణ్ డా. కె.జె. ఏసుదాసు, పద్మభూషణ్ డా. ఎస్.పి. బాలసుబ్రమణ్యం, పద్మభూషణ్ డా. పి. సుశీల, డా. ఎస్. జానకి, పద్మశ్రీ డా. కె.ఎస్. చిత్ర, మణిశర్మ, దేవిశ్రీ ప్రసాద్, జి. ఆనంద్ వంటి సినీ ప్రముఖుల చే సంగీత కచేరీలు.
- శ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి, శ్రీ గొల్లపూడి మారుతీరావు, డా. ఆవుల మంజులత, బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ, డా. సింహాచల శాస్త్రి, డా. సుద్దాల అశోక్ తేజ, శ్రీ అనంత శ్రీరామ్, శ్రీ రామజోగయ్య

శాస్త్రి, శ్రీ తనికెళ్ళ భరణి, శ్రీ జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు, డా. మేడసాని మోహన్, డా. గరికపాటి నరసింహారావు, డా. మాడుగుల నాగఫణి శర్మ, డా. నరాల రామారెడ్డి .... వంటి మహామహుల చే సాహిత్య సమావేశాలు, కవి సమ్మేళనాలు, అవధానాలు, ప్రవచనాలు, సత్కార సభలు.

- విభిన్న రంగాలలో వైవిధ్యభరితంగా సేవలందిస్తున్న డా. ప్రసాద్ తోటకూర గారు ఇటు కన్న దేశానికీ, అటు ఉన్న దేశానికీ ఆత్మీయ ప్రముఖలలో ఒకరుగా ప్రత్యేక స్థానాన్ని సొంతం చేసుకోవడం పట్ల ప్రతి తెలుగు హృదయం కృతజ్ఞతాపూర్వకంగా ఆనందం వ్యక్తం చేస్తున్నది.
- మరిన్ని వివరాలతో కూడిన “ప్రసాద్ తోటకూర డాట్ కామ్” వెబ్ సైట్ ఆయన సామాజిక సేవకు దర్పణం పడుతూ అందరికి మరింత స్ఫూర్తిని కలిగిస్తుంది.



సంకలనం: మడిపల్లి దక్షిణామూర్తి,

*ఆకాశవాణి కళాకారులు మరియు సీనియర్ వ్యాఖ్యాత*